ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 3-1-2026 పేజీలు : 8

వరంగల్, జనవరి 1 :
విద్యారంగంలో పోటీ పెరగడంతో పలు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి. దీంతో డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న బడిబాటను కళాశాల స్థాయిలో సైతం నిర్వహించాలని కార్యాచరణ రూపొందిస్తోంది. అలాగే డిగ్రీలో కొత్త కోర్సులను ప్రవేశ పెట్టనుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణి ఉన్నత విద్యామండలి అధికారులకు ఇటీవల మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 18 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇందులో ఆరు ప్రభుత్వ, 12 ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలున్నాయి. వీటిల్లో 3,173 మంది విద్యార్థులు తొలి సంవత్సరం ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో సైతం బడిబాట కార్యక్రమం అమలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. గతంలో కొన్ని డిగ్రీ కళాశాలల లెక్చరర్లు బడి బాట కార్యక్రమం మాదిరిగా ప్రచారం చేపట్టారు. 2026-27 విద్యా సంవత్సరంలో రాష్ట్ర విద్యా శాఖ ఉన్నత విద్యలో కూడా బడిబాట చేపట్టనుండటంతో ఇప్పుడు అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో తప్పనిసరి కానుంది. కాలేజీ లెక్చరర్లు ప్రభుత్వ, ప్రైవేటు కస్తూర్బా, గురుకుల కాలేజీల్లోకి వెళ్లి తమ కళాశాలల్లో ఉన్న కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు.




# డిగ్రీ వరకు ‘బడిబాట’

## కొడకండ్ల ఎస్టీ హాస్టల్ ఘటనపై కలెక్టర్ సీరియస్..

### నిందితుడిపై చర్యలకు తల్లిదండ్రుల విన్నపం

కొడకండ్ల, జనవరి 02, ( ప్రజాజ్యోతి) :
మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో పదో తరగతి విద్యార్థి ప్రభాకర్‌పై జరిగిన దాడి ఘటనపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హసీనా, స్పెషల్ ఆఫీసర్ విక్రమ్ శుక్రవారం హాస్టల్‌ను సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు.అధికారులు హాస్టల్‌లోని విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి, బుధవారం రాత్రి జరిగిన దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలపై ఆరా తీశారు. ఇదే సమయంలో బాధిత విద్యార్థి ప్రభాకర్ తల్లిదండ్రులు అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తమ కుమారుడిని చిత్రహింసలకు గురిచేసిన నిందితుడిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ ఘటనపై



విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మేడారం జాతర-2026ను విజయవంతం చేయాలి

- మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలి
- ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి

5



# సర్పంచ్, అతని సోదరుల నుంచి ప్రాణహాని ఉంది


## యువకుల ఆరోపణ-ఇంటిపైకి వెళ్లి దాడి.. తీవ్ర గాయాలపాలైన యువకులు



**ధర్మసాగర్, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామ సర్పంచ్, అతని సోదరుల నుంచి తమకు, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని గ్రామానికి చెందిన యువకులు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ తమపై జరిగిన దాడి వివరాలను వెల్లడించారు. బాధితుల వివరాల ప్రకారం, గ్రామంలో ఒకరి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే కార్యక్రమం వద్ద చిన్నపాటి మాటా మాటా తలెత్తింది. ఆ వివాదం క్రమంగా పెరిగి తీవ్ర ఘర్షణకు దారి తీసిందని తెలిపారు. ఇదే క్రమంలో సర్పంచ్, అతని సోదరులు తమపై దాడికి పాల్పడటమే కాకుండా తమ ఇంటిపైకి వెళ్లి దౌర్జన్యం చేశారని ఆరోపించారు. దాడి జరుగుతున్న సమయంలో ఆపడానికి వెళ్లిన యువకులను సైతం ఇష్టారీతిన కొట్టారని చెప్పారు. ఈ దాడిలో పలువురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అట్టి యువకులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అనంతరం తమపై మరిన్ని దాడులు జరగకుండా పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

# రైతులకు తీరని యూరియా కష్టాలు.. పత్తాలేని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు

## మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట జనవరి 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు అంచనా లేదు, సమీక్షలేదని నర్సంపేట మాజి శాసనసభ్యులుపెద్దిసుదర్శన్‌రెడ్డిఈసందర్భంగా,మాట్లాడుతూ..పొగ మంచులో తీవ్రచలిలో యూరియా కోసం రైతులు,మహిళలు క్యూ లైన్ లో ఉంటున్నారు,నర్సంపేట నియోజకవర్గంలో, వరంగల్ జిల్లాలో ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి.స్వయంగా కలెక్టర్ గారే క్యూ లైన్ లను పరిశీలించవలసిన పరిస్థితి.రైతులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న పట్టించుకోని పాలకులు..పత్తాలేని అధికార పార్టీ, ఎమ్మెల్యేలు,జిల్లా మంత్రులు, నాయకులు.రెండు సంవత్సరాలుగా రైతులకు తీరని యూరియా కష్టాలు మొద్దు నిద్రలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు సమీక్ష లేదు, అంచనా లేదు.ఎమ్మెల్యేలు, మంత్రులు వ్యవసాయ అధికారులు జిల్లాలో ఒక్క సమీక్ష నిర్వహించలేదు ఇప్పటివరకు.కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో, జిల్లాలో ప్రతి సీజన్ కుసాగు అంచనాల పైన వ్యవసాయ అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు సరిపడా యూరియా నిల్వలను అందుబాటులో ఉంచేదివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు యూరియా ఉందని చెబుతారు ,కానీ గ్రామాలలో మాత్రం రైతులకు యూరియా సరిపడా ఇవ్వరు ఈ ప్రభుత్వానికి యాసంగి సాగు పైన అంచనా లేదు, రైతులకు యూరియా సకాలంలో అందించే ఉద్దేశం లేదు.యాప్ పేరుతో కాలయాపన చేసినా ప్రభుత్వం, సరైన సమయానికి యూరియా అందక రైతులు పంట దిగుబడి కోల్పోయే ప్రమాదం ఉంది, ఇప్పటికే వానాకాలంలో యూరియా దొరకక రైతులు తీవ్రంగా నష్టపోయారు యూరియా పంపిణీలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులను ,మహిళలను వ ృద్ధులను ,చిన్నపిల్లలతో సహా కుటుంబాలను మొత్తం రోడ్డుమీద క్యూలైన్లో నిలబెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.యాసంగి పంట కాలం ప్రారంభంలోనే రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే భవిష్యత్తులో పంటకు కావలసిన యూరియా అందుతుందా లేదా అనే ఆందోళన రైతుల్లో ఉందిమొన్నటి ఎన్నికలలో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంటే మొఖం చాటేశారు..కొనుగోలు కేంద్రాల వద్ద కాంటాల వద్ద, కమిషన్ల కోసం ముందున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు యూరియా పంపిణీలో ఎందుకు లేరు యూరియా పంపిణీలో వ్యవసాయ అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ముఖ్యమంత్రి కి సమన్వయం లేదూ, సరైన ప్రణాళిక లేదు..వారి అసమర్థత అనలోచిత విధానాలతోనే రైతులకు ఈ దుస్థితి ఏర్పడింది.గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని కష్టాలే.రైతు భరోసా సరైన సమయంలో ఇవ్వలేదు, రైతులకు బోనస్ ఎగవేసినారు, కొనుగోలులో కాంగ్రెస్ నాయకులే స్వయంగాఅక్రమాలుచేస్తున్నారుఈరోజుయూరియాకూడాఅందించలేకున్నారు.కాంట్రాక్టులు, కమిషన్ల కోసం తిరుగుతూ రైతులకు, నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికైనా రైతుల గురించి ఆలోచించండి.

# ఖమ్మంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయండి

## -సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



**రఘునాథపల్లి, జనవరి 2 ( ప్రజాజ్యోతి):** సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జనవరి 18 జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రఘునాథపల్లి, కంచనపల్లి గబ్బెట, బానాజీపేట,శ్రీమన్నారాయణ పురం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న,ఆకుల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చొప్పరి సోమయ్య,మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేష్, నాయకులు పసుల దానియేల్, ముప్పిడి ఎల్లయ్య, తూడి రేణు బాబు, శ్రీను, భాషాపాక లత, గొంగళ్ల వెంకటయ్య, శ్రీకాంత్, నాల్లపల్లి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హసన్‌పర్తి,జనవరి 2(ప్రజాజ్యోతి):** విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం జయగిరి రోడ్డులోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను విజ్ఞాన శాస్త్ర పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను పలకపై రాయించి పరిశీలించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను తెలుసుకున్నారు.తరగతుల నిర్వహణ, చదువుల్లో విద్యార్థినుల ప్రగతి, బోధన విధానాలపై ఉపాధ్యాయినులతో జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని అన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్, గురుకుల పాఠశాల సమన్వయ అధికారి రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రపుల్లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జిమ్మిలాల్ నాయక్



**వెంకటాపురం,జనవరి 2 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా,వెంకటాపురం మండలపరిషత్ అభివ ృద్ధి అధికారిగా గూగులోత్ జిమ్మీ లాల్ నాయక్ శుక్రవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో వెంకటాపురం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జి రాజేంద్రప్రసాద్ డిసెంబర్ 17న జరిగినటువంటి పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ రోజు విధినిర్వహణలో ఉండగానే గుండెపోటుతో మ ృతి చెందారు.అప్పటినుండి ఏటూర్ నాగారం ఎంపీడీవో శ్రీనివాస్ వెంకటాపురం ఇన్చార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం వెంకటాపురం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జిమ్మిలాల్ నాయక్ ను పూర్తిస్థాయి మండల పరిషత్ అభివ ృద్ధి అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు కార్యాలయం సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

# వినూత్న రీతిలో సీట్ బెల్ట్ ధరించని వారికి రోజా పూలు ఇచ్చిన రవాణా శాఖ అధికారి

## మహేష్ గౌడ్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02 ( ప్రజాజ్యోతి) :** జనవరి 01 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జనగామ జిల్లా రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో వాహన దారులకు సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినూత్న రీతిలో సీట్ బెల్ట్ ధరించని వారికి రోజా పూలు ఇచ్చి వాహనదారులు సీట్ బెల్ట్ ధరించమని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరు సిట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని రవాణా శాఖ అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ ఎండీ సమ్మద్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చత్రపతి శివాజీ విగ్రహం పై దాడి చేయడం సిగ్గుచేటు

కేశిరెడ్డి జైపాల్ రెడ్డి



**రాయపర్తి, జనవరి 02 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామంలో శివాజీ విగ్రహం పై జరిగిన దాడి సిగ్గుచేటని వరంగల్ జిల్లా ఉమ్మడి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి అన్నారు . శుక్రవారం బంధనపల్లి గ్రామాన్ని వారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ హిందువుల మాన బిందువులైన మాతృభూమి రక్షణ కోసం, దేవాలయాల విధ్వంసాన్ని ఆపడం కోసం, గోమాత రక్షణ కోసం ,మహిళల మాన, ప్రాణ సంరక్షణ కొరకు కృషి చేసిన మహనీయుడు అన్నారు. హిందూ సమాజం, ధర్మం కోసం కోసం పనిచేశాడో, ఆగ్రామంలో శివాజీ విగ్రహం ఆధారంగా గ్రామంలో హిందువుల మధ్య భేద భావాలు సృష్టించి విభజించడం దుర్మార్గమని అన్నారు. శివాజీ విగ్రహం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు.. గ్రామంలో రాజకీయం పేరుతోనే సంఘవిద్రోహ శక్తులు శివాజీ విగ్రహం దాడి చేయడం సిగ్గుచేటని, ఈ సంఘటనను హిందూ సమాజం క్షమించదని తెలియజేశారు. ఫిబ్రవరి మాసంలో శివాజీ జయంతి వరకు ఈ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం చేయాలని కోరారు. లేనిపక్షంలో విశ్వహిందూ పరిషత్ ముందుండి గ్రామ ప్రజలందరినీ ఏకం చేసి శివాజీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ శివ రాములు మాట్లాడుతూ చత్రపతి శివాజీ అంటే హిందూ సమాజానికి యువతకు మార్గదర్శకుడు, యువతలో దేశభక్తిని ,మాతృభక్తిని నిర్మాణం చేసే నాయకుడు అని తన జీవితాంతం హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడిన మహనీయుడు శివాజీ అన్నారు. అటువంటి శివాజీ విగ్రహం పైన దాడి చేసిన దుండగులను ఎంతటి వారైనా గుర్తించి పోలీస్ శాఖ వారు చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, లేదంటే బజరంగదళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. గ్రామస్తులందరూ కూడా హిందూ వ్యతిరేక శక్తులను గమనిస్తూ చత్రపతి శివాజీ విగ్రహాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని గ్రామ యువతను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి.రమేష్ విశ్వాహిందు పరిషత్ కిలా ప్రఖండ కార్యదర్శి, గండి.నాగరాజు కిలా సహ కార్యదర్శి, వడ్లకొండ.మణిదీప్, విశ్వహింద్ పరిషత్ వర్ధన్నపేట కార్యదర్శి, చెంగల సంతోష్, శెట్టి రాజు, మునిగడప.నాగరాజు, బెల్లం.శశాంక్, ఎనగందుల.రంజిత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓసీ సింహగర్జన సభ విజయవంతం చేయాలి

ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ రెడ్డి



ఓసీ ల హక్కుల కోసం ఓసీ కులాల ప్రజలు కలిసి కట్టుగా కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైందని ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రెడ్డి సంఘం, ఆర్యవైశ్య సంఘం, వెలమ సంఘం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింహ గర్జన బహిరంగ సభ గోడ పత్రికనుఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేము ఏ కులానికి వ్యతిరేకం కాదని ఓసీ కులాల హక్కులు, సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ నెల 11వ తేదీన హన్మకొండ లోని ఆర్ట్స్ కాలేజీలో జరిగే ఓసీ సింహ గర్జన సభను విజయవంతం చేయడానికి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ ఆదాయ పరిమితి 5లక్షల నుండి పది లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఒకసారి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తీసుకుంటే ఐదు సంవత్సరాలు ఉపయోగపడేలా మార్పులు చేయాలని అన్నారు. అన్ని కులాలకు ఉద్యోగ వయో పరిమితి ఒకే రకంగా ఉండేలా చట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ నాయకులు శిరుప రాజయ్య, బిల్ల రాజిరెడ్డి, జనగామ కరుణాకర్ రావు , దొడ్డ రాజు, పల్లెర్ల రవికుమార్, రేగురి సురేష్ కుమార్ ,మామిడాల రవీందర్ రెడ్డి, పాడి మహేందర్ రెడ్డి, ముత్తిరెడ్డి మధుకర్ రెడ్డి, చుండి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలను సందర్శించిన పూర్వ విద్యార్థులు



**వర్ధన్నపేట జనవరి 2, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలను పూర్వ విద్యార్థులు నూతన సంవత్సరం సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా నంచర్ల సరోజన, రాచమల్ల శిల్పలు తమ మిత్రబృందంతో కలిసి పాఠశాలను సందర్శించి, ప్రధానోపాధ్యాయురాలు శైలజకి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూర్వ విద్యార్థులు గతంలో పాఠశాలకు కంప్యూటర్లు అందజేసిన విషయం గుర్తుచేస్తూ, వాటి రిపేర్‌కు సంబంధించిన ఖర్చులను త్వరలోనే భరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తాము చదువుకున్న రోజుల్లో ఆడి పాడి విద్యాభ్యాసం చేసిన తరగతి గదులను సందర్శించి, ప్రస్తుతం విద్యార్థులు పొందుతున్న కంప్యూటర్ శిక్షణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సహకారానికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# 8 ఫీట్ల వెడల్పుతో సైడ్ కాలువలు నిర్మించాలి

ఆర్ అండ్ బి అధికారులను కోరిన గాంధీనగర్ సర్పంచ్

సానుకూలంగా స్పందించిన అధికారులు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 01:** గణపురం మండలం గాంధీనగర్ జంక్షన్ లో నూతనంగా చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా ఐదు ఫీట్లతో నిర్మించనున్న సైడ్ కాల్వను ఎనిమిది ఫీట్లకు పెంచాలని గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ ఆర్ అండ్ బి అధికారులకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని వర్షం నీరు మొత్తం మెయిన్ రోడ్డు సైడ్ కాలువలకు వస్తుందని దాంతో ఐదు ఫీట్ల నిడివి సైడ్ కాలువలు ఇబ్బందికరంగా మారుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయంగా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ ఎనిమిది ఫీట్ల సైడ్ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సర్పంచ్ శ్రీనివాస్ అధికారులను కోరారు. ఈ విషయంగా గ్రామపంచాయతీ నుండి అధికారికంగా లేఖను అందజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులను నిర్వహించాలి

- ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు





**వాజేడు, జనవరి 02, (ప్రజాజ్యోతి):** మండల విద్యా వనరుల కేంద్రం(ఎంఈఓ కార్యాలయం) నందు ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాజేడు మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును డీఎస్ఈ, ఎఫ్ఆర్ఎస్ యాప్ నందు నమోదు చేయాలని, విద్యార్థుల రోజువారి మధ్యాహ్న భోజన (ఎండిఎం) సంఖ్యను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ నందు నమోదు చేయాలని, పదవ తరగతి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఏబిసిడి గ్రూపులుగా విభజించి స్పెషల్ క్లాసులు నిర్వహించాలని, మండలంలోని ఉపాధ్యాయులందరూ పాఠశాలలకు సమయపాలన పాటించి హాజరు కావాలని, ఆన్లైన్ ఆక్టివిటీస్ లో మండలాన్ని ముందంజలో నిలపాలని, హై స్కూల్ విద్యార్థులకు ఏఐక్సెల్ లాబ్స్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ ను ఎక్కువ విద్యార్థులు వీక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బడి మానేసిన వారి సర్వే వివరాలను న్యూ ప్రబంధ్ పోర్టల్ లో నమోదు చెయ్యాలని సూచించారు. మూడవ తరగతి పిల్లలను గ్రూపులుగా చేసి వారి యొక్క సామర్థ్యలను పరీక్షించి, మెరుగుపరచాలని అన్నారు. అనంతరం మండలంలో ఉన్న అన్ని పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య కంటే మిగిలిఉన్న బెంచిలను ఎంపీపీఎస్ వాజేడు నాగారం పాఠశాల నుండి ఎంపీపీఎస్ వాజేడు కూ 12 బెంచిలను, ఎంపీయుపిఎస్ గుమ్మడిదొడ్డికి 7 బెంచిలను తరలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి లు జేయందర్, సునీత, రామన్న, వెంకన్న, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల హామీపై వెనకడుగు
## కాంగ్రెస్ నాయకులు మాట తప్పారన్న అజయ్ కుమార్




**నెక్కొండ, జనవరి 02 (ప్రజా జ్యోతి):** అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు నర్సంపేట నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇక్కడ ఇదివరకే ఉన్న కోటాకు అదనంగా మరో 3,500 ఇందిరమ్మ ఇళ్లకు ప్రొసీడింగ్స్ ఇస్తానని స్వయంగా ప్రకటించారని, కానీ నేడు ఆ హామీని గాలికి వదిలేశారని విమర్శించారు. సీఎం ఇచ్చిన ఈ హామీని అడ్డం పెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే, గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ఇళ్లు మంజూరు చేస్తామని ఓట్లు వేయించుకున్నారని, తీరా గెలిచిన తర్వాత లబ్ధిదారులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తామని ఆశచూపి ఇప్పుడు వారి గోడు వినే తీరిక లేకపోవడం వంచన కాదా అని ప్రశ్నించారు. మరోపక్క సాగు పనుల వేళ రైతులు యూరియా కోసం రోడ్లెక్కి అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అదనంగా ఇస్తానన్న 3,500 ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని, రైతులకు అవసరమైన యూరియాను యుద్ధ ప్రాతిపదికన సరఫరా చేయాలని, లేనిపక్షంలో ఊరూరా ధర్నాలు చేపట్టి కాంగ్రెస్ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామని అజయ్ కుమార్ హెచ్చరించారు.

# గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక, శ్రీనివాస్ దంపతులకు సన్మానం




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02 :** గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులను వార్డ్ సభ్యులు కోడెపాక అనిల్ లను శుక్రవారం గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను, గుడ్డుతో భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుపుస్తకాలు పంపిణీ చేసి పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ,గ్రామంలోని ప్రతీ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు తన సహాయ సహకారాలను అందిస్తానని, అలాగే మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలంధర్ ,శ్రీధర్. చంద్రమౌళి, స్వర?లత లు పాల్గొన్నారు.

# తాసిల్దార్ ఎంపిడివో కలిసిన గణపురం మండలం బిఆరెస్ సర్పంచ్ లు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02:** గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మోతె కరా?కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఎంపీడీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన గణపురం మండలం బిఆర్ఎస్ సర్పంచులు పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య నగరంపల్లి సర్పంచకొడారి హైమావతి ధనంజయ్ కొండాపూర్ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ నగరంపల్లి ఉప సర్పంచ్ దంసాని శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలీసాని లక్ష్మీ నరసింహారావు మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్ సీనియర్ నాయకులు చాడ కిష్ట స్వామి మామిడి రమణకర్ మామిడి బాలకృష్ణ నగరంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో కొయ్యూరు గ్రామంలో పరిశుభ్రత పనులు



**మల్హర్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య :** మండలంలోని కొయ్యూరు గ్రామంలో నూతన సర్పంచ్, కొండ రాజమ్మ,ఉప సర్పంచ్ లకావత్ నవేందర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం కొయ్యూర్ బస్టాప్ డివైడర్ కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లు మరియు దుమ్ము, మట్టిని పంచాయతీ సిబ్బంది తో రోడ్డు కు ఇరువైపుల పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్ తో క్లీన్ గా చేసి చెత్త చేదారాన్ని తొలిగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వేల్పుల వెంకటేష్, లాకావత్ తిరుపతి, కుంభం సమ్మి రెడ్డి, ప్రశాంత్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చెల్పూర్ పరిధిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02 :** గణపురం మండలంలోని చెల్పూర్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు శనివారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 33/11కేవీ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెల్పూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు నిర్వహించడం జరుగుతుందని చెల్పూర్ సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

# బిక్షపతి తండ్రి మృతికి జక్క అశోక్ నివాళి



**చెన్నారావుపేట జనవరి 2 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేల్పుల బిక్షపతి తండ్రి వేల్పుల కట్టయ్య మృతి పట్ల చెన్నారావుపేట మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కట్టయ్య లింగాపురంలోని స్వగృహంలో కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జక్క అశోక్ లింగాపురం గ్రామానికి చేరుకుని, కట్టయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ నాయకులు బిక్షపతి కుటుంబానికి తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,కుమారస్వామి,దగ్గుల లింగన్న,చిలువేరు నగేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో పులకించిన గుండ్రపల్లి
## ఆనందయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం



**నెక్కొండ జనవరి 2 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని గుండ్రపల్లి సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆనందయ్య గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ భక్తజన సందోహంగా, అత్యంత ఘనంగా జరిగింది. భజన సంకీర్తనలు, మాలాధారుల ఆధ్యాత్మిక నృత్యాల నడుమ జరిగిన ఈ వేడుక శబరిమల క్షేత్రాన్ని తలపించింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో భాగంగా నిర్వహించిన భారీ అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వామివారిని దర్శించుకున్న వందలాది మంది భక్తులకు ఆలయ కమిటీ వారు రుచికరమైన ప్రసాద వితరణ చేశారు. వచ్చిన ప్రతి భక్తుడు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి తృప్తిగా వెనుదిరిగారు. అన్నదాన సేవలో గ్రామ యువత, భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని ఆధ్యాత్మిక స్ఫూర్తిని చాటారు. మాలాధారుల కోసం నూతన కుటీర భవనాన్ని నిర్మించిన దాతలు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయవాది సానేపల్లి రామలక్ష్మణ రెడ్డి, డాక్టర్ తేజస్విని రెడ్డి దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసు మల్లికార్జున్ రెడ్డి, అనూరాధ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. రామాలయ కమిటీ, అయ్యప్ప స్వాములు మరియు గ్రామస్తుల సమన్వయంతో జరిగిన ఈ మహోత్సవం భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.

## వెల్టి మోడల్ స్కూల్ ఆంగ్లోపాధ్యాయుడు కందగట్ల గణేష్ కి 'విద్యారత్న' అవార్డు"



**రఘునాథపల్లి, జనవరి 2( ప్రజాజ్యోతి):** ఇటీవల వెల్టి మోడల్ స్కూల్ ఆంగ్లోపాధ్యాయుడు కందగట్ల గణేష్ కి విద్యారత్న అవార్డును ఉత్తరప్రదేశ్లోని విజన్ వెల్నెస్ ఫౌండేషన్ వారు ప్రకటించారు. ఈరోజు పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ అవార్డు గ్రహీత గణేష్ కి ఈ అవార్డు ప్రధానం చేసి, తనని అభినందించారు. హనుమకొండ జిల్లా, శాయంపేట మండలం, పత్తిపాక గ్రామానికి చెందిన గణేష్ గత 30 సంవత్సరాలుగా ఆంగ్ల విద్యా బోధన చేస్తూ విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో తీర్చిదిద్దుతున్నారు. తన కెరీర్లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారు. పలు సందరాలేలో గతంలో తన ద్వారా విద్యను ఆర్జించిన పూర్వ విద్యార్థులు గణేష్ ను సన్మానించడం జరిగింది. ఈ సందరరేగా గణేష్ మాట్లాడుతూ మరింత పెంచిందన్నారు. తనకు ఎప్పుడు బాసటగా నిలుస్తూ ఉన్న ప్రిన్సిపాల్ కి, తన తోటి ఉపాధ్యాయులకి మరియు కుటుంబ సభ్యులకి ఈ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రమశిక్షణతో చదవాలి




**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 2,**

ప్రభుత్వ కళాశాలలో ని విద్యార్థుల క్రమశిక్షణతో చదవాలని నోడల్ అధికారి వెంకన్న అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్య సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అవసరాలు తెలుసుకొని క్రమశిక్షణతో చదువుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ బి శ్రీదేవి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు శుభ్రత పోషక విలువలపై కళాశాల సిబ్బందికి సూచనలు చేశారు సొంత విరాళాలతో దాతల సాయంతో మధ్యాహ్న భోజనానికి అవసరమైన సామాగ్రిని అందించారు విద్యార్థుల ఆరోగ్యం పోషణ హాజరు శాతం మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఉచితం గా అందించారు. తద్వారా విద్యార్థుల్లో ప్రోత్సాహం ఆత్మవిశ్వాసం మెరుగుపడుతుందని ప్రిన్సిపాల్, శ్రీదేవి అన్నారు

## మేడారం జాతర-2026ను విజయవంతం చేయాలి

**- మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలి**

**- ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి- మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రానున్న మేడారం జాతర 2026ను సమర్థవంతంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి అధికారుల సమీక్షాసమావేశం సందరరేగా అధికారులను ఆదేశించారు. మొదటగా మేడారం ఆలయప్రాంగణంలో జరుగుతున్న అభివ ృద్ధి పనులను గురించి ఆరా తీసి, త్వరితగతిన అభివ ృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా ఆయన మేడారం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశంలో మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు లక్షలాది ప్రజలు తరలి వస్తారని, దానికి అనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంతో దూరం నుండి భక్తులు వస్తారని వారికి దర్శనం సాఫీగా జరిగేలా తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత జాతరలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఆయా జోన్ లలో, సెక్టార్ లలో తిరిగి పనిచేయాలని సూచించారు. జాతరకు ఎంత సిబ్బంది అవసరమైతే అంత మందిని తీసుకోవాలని, ప్రజల కోసం కలిపి ఏర్పాటు చేసే బందోబస్తుకు వెనకాడొద్దని అధికారులను ఆదేశించారు.

మేడారం జాతర సందరరేగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని అధికారులకు సూచన చేశారు. ఎట్టి పరిస్థితులను ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చి వెళ్లే వాహనాల దారి మళ్లింపు విషయమై ముందస్తు ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రామగుండం సిపి అంబర్ కిషోర్ జా, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం, మహబూబాబాద్ ఎస్పీ శబరీష్, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్, అదనపు ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 2,**

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బిజెపి ములుగు జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, అడ్వకేట్ జగదీశ్వర్ తల్లి భాగ్యలక్ష్మి గత వారం రోజుల క్రితం మరణించగా శుక్రవారం ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు వారి వెంట చిట్యాల బిజెపి మండల అధ్యక్షులు కుర్ర వెంకటేష్ గౌడ్ నాయకులు సుద్దాల వెంకన్న పాలకుర్తి ప్రకాష్ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ నగరపు రమేష్ ఉమ్మడి రాకేష్ బండి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ

**బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీర బాలాజీ**



**మల్హర్, జనవరి 02 ప్రజాజ్యోతి :**

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొత్తపల్లి సుమన్ కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, నూతన సర్పంచ్ అజ్మీరా సారక్క వార్డు సభ్యులతో కలిసి పరమర్శించారు. ఈసందరరేగా వారి కుటుంబానికి రూ 5000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అన్ని విధాలుగా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రాజేదర్ వార్డు సభ్యులు అజ్మీరా రాజు (పర్స్), అజ్మీరా రాజు, కొత్తపల్లి తిరుమల-రణధీవ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య, ఇప్ప కృష?కర్, అజ్మీరా రాజు, అజ్మీరా బాలకిషన్, అజ్మీరా తిరుపతి, నాంపల్లి సురేష్ , ఇప్ప దేవే%శీ%దర్, బానోత్ శ్రీను. గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ ఎమ్మెల్యే పుట్ట**

**మల్హర్, జనవరి 02 ప్రజాజ్యోతి :**

మల్హర్ రావు మండలంలోని రుద్రారం గ్రామంలో మాజీ సర్పంచ్ పగడాల నారాయణ తల్లి రాజవ్వ శుక్రవారం మరణించగ వారి పార్థీవ దేహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజవ్వ కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# సారలమ్మ ప్రధాన ఆర్చీ పిటి. భీమ్ అమరిక పనులు ప్రారంభం

## - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ వన దేవత ప్రధాన ఆర్చీ పిటీ. భీమ్ ను అమరిక పనులు ప్రారంభం చేయడం జరిగిందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. శుక్రవారం తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ ప్రధాన ఆర్చి పిటీ. భీమ్ అమరిక పనులను, మోడల్ క్యూలైన్స్ నిర్మాణ పనులు, గద్దెల చుట్టూ ఏర్పాటు చేసే గ్రిల్స్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారలమ్మ ప్రధాన ఆర్చి,పిటి భీమ్ అమరిక పనులు ప్రారంభించడం జరిగిందని , పిటి భీమ్ పై సారలమ్మ వనదేవత వంశవృక్షం,కోయ బొమ్మల లిపి,చిత్రాలు ఏర్పాటు చేయడం



జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడుజగ్గారావు,ఆలయపూజారులు, గుత్తేదారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కలెక్టర్ దివాకరను పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బైరెడ్డి భగవాన్ రెడ్డి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించడంతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ గా నియామకమైన తరువాత మొదటిసారి కలెక్టర్ ను కలవటం పట్ల ఆయన భగవాన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,నాయకులు బుర్ర సమ్మయ్య



గౌడ్,మాడుగుల రమేష్,బేతి సతీష్ తదితరులున్నారు.

# ఇందిరా మహిళా శక్తి పెరుగుతున్న మహిళల ఆర్థిక ప్రగతి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02 (ప్రజాజ్యోతి) :** మహిళలకు అనువైన, ఆర్థిక ఎదుగుదలకి ఇందిరా మహిళా శక్తి పథకం ఎంత గానో దోహద పడుతుందని దీనితో మహిళలు వ్యాపారవేత్త లుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాళ్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు బ్యాంకు లింకేజీ ద్వారా, స్త్రీనిధి నుండి పొందిన రుణాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని పూర్తిగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాల ద్వారా నిరంతర ఆదాయం పొందుతూ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా, స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార నిర్వహణలో నైపుణ్యాలు పెంపొందించుకొని, నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు స్వావలంబన దిశగా ముందడుగు వేయడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో రూ. 1.20 లక్షల పెట్టుబడితో జై సాయి వర్ధన్ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు వి. శృతి, అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 1.25 లక్షల పెట్టుబడితో వారాహి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు గజవెల్లి శశిరేఖ ప్రతాప్ లచే వనిత టీ స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాళ్ల ద్వారా ఆయా మహిళలకు నిరంతర ఉపాధి కలగడంతో పాటు ఇతర స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదర్శంగా నిలువనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## - వాహనదారులకు అవగాహన కల్పించిన ఆర్టీఓ



**వరంగల్ సిటీ, జనవరి 02(ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం నగరంలోని ప్రధాన రహదారులపై వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలనే ఉద్దేశంతో జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్‌బెల్ట్ వినియోగంపై వాహనదారులకు వివరించారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆర్టీఏ పిలుపునిచ్చారు. **ప్రభుత్వ పాఠశాలలో:** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వరంగల్ ఆర్టీఏ ఆధ్వర్యంలో శుక్రవారం రంగసాయిపేట, శంభునిపేట, మామునూరు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కలిగించారు. అదేవిధంగా రహదారుల్లో కారులో ఇతర వాహనాల్లో వెళుతున్నటువంటి వాహన చోదకులకు సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాలు నడిపించాలి అనే అంశంపై తెలియజేశారు. అదేవిధంగా వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ క్షేమంగా ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్టీఏ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, జయపాల్ రెడ్డి, ఏఎంవిఐ లతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై కఠిన ఆదేశాలు

## ఏటూరునాగారం బస్టాండ్ పరిసరాల్లో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత- లక్ష్మణ్ బాబు తనిఖీలు



**ఏటూరునాగారం జనవరి 2 ప్రజా జ్యోతి:** మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యులతో కలిసి ఈరోజు స్థానిక బస్టాండ్ ఆవరణలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్ల పరిశీలన బస్టాండ్ ఆవరణలోని టాయిలెట్లను పరిశీలించిన సర్పంచ్ , ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిత్యం బ్లీచింగ్, ఫినాయిల్ ఉపయోగించి అత్యంత శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీల తనిఖీబస్టాండ్ సమీపంలోని హోటళ్ల వద్ద ఉన్న మురుగు కాలువలు, డ్రైనేజీ గుంతలను సర్పంచ్ మరియు కార్యదర్శి స్వయంగా పరిశీలించారు. హోటళ్ల నుండి వెలువడే వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోయి మురుగు నీరు నిలిచిపోవడంపై హోటల్ యజమానులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు: డ్రైనేజీలు బ్లాక్ అవ్వకుండా పూడిక తీయించాలని, మురుగు నీరు రోడ్లపైకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి కి మరియు సిబ్బందికి సూచించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు మరియు పంచాయతీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్, రెడింగ్టన్ ఫౌండేషన్ (కోల్ట్) సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. శిక్షణ తర్వాత ఉద్యోగ అవకాశాలను కల్పించడంపై ద ృష్టి సారిస్తారని, తద్వారా శిక్షణ పొందిన వారు తక్షణమే ఉద్యోగంలో చేరవచ్చున్నారు. మంచి ఉద్యోగం లో సెటిల్ కావాలని అనుకున్న వాళ్లకి ఇది ఒక సువర? అవకాశమన్నారు. శిక్షణ అనంతరం నెలకు 13,000 నుంచి 18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టరెట్ లోని కాన్ఫరేన్స్ హాల్ లో నిర్వహించిన ఈ డ్రైవ్‌లో 40 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని అన్నారు. రియల్ టైం ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ శిక్షణ వ్యవధి 38 రోజులు విద్యార్హత పదవ తరగతి మరియు ఇంటర్ శిక్షణ ప్రారంభం జనవరి 2026,సప్లై చేయిన్ అసోసియేట్ : శిక్షణ వ్యవధి 53 రోజులు, విద్యార్హత ఇంటర్, శిక్షణ ప్రారంభం జనవరి 2026 ఎక్స్పోర్ట్ ఇంపోర్ట్ ఎగ్జిక్యూటివ్ : శిక్షణ వ్యవధి 73 రోజులు విద్యార్హత గ్రాడ్యుయేట్, ఉచిత సౌకర్యాలు, ఫుడ్, వసతి, ఇండస్ట్రియల్ విజిట్స్‌స్కిల్ ఇండియా సర్టిఫికేట్ 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్, అప్రోక్సిమేట్ సాలరీ రూ. 13,000 నుండి 18,000 వరకు, అర్హతలు వయస్సు 19 నుండి 28 సంవత్సరాలు, కుటుంబ ఆదాయం సంవత్సరానికి 3 లక్షల లోపు ఉండాలని, ట్రైనింగ్ లొకేషన్, నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, శివం రోడ్, విద్యానగర్, హైదరాబాద్ నందు నిర్వహించను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ వసంత, ఏ.పి.డి నూరోద్దీన్, మౌనిక, లాజిస్టిక్ కౌన్సిలింగ్ అఫ్ ఇండియా అండర్ స్కిల్ ఇండియా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట జనవరి 2, ప్రజా జ్యోతి :** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఎమ్మెల్యే నాగరాజు విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గానికి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాల కోసం తగిన నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



# మాజీ ఎమ్మెల్యే పెద్ది అసత్య ఆరోపణలు మానుకో

**-ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదు -కనీషన్లు తీసుకునే సంస్కృతి మీది**

**-బహిరంగ విచారణకు సిద్ధం-మాజీ ఎమ్మెల్యే పెద్దిపై ఆగ్రహం వ్యక్తం చేసిన**

**-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**




**నర్సంపేట జనవరి 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదని, కమిషన్లు తీసుకుని సంస్కృతి మీదని బహిరంగ విచారణకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 25వ వార్డులో దాదాపు 50 లక్షల రూపాయలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ, ఇకనైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే దొంతిపై దుష్ప్రచారం తగదని, కమిషన్లు తీసుకుని సంస్కృతి మీదని బహిరంగ విచారణకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు, నర్సంపేట నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులను మరిచి కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం జరుగుతుందని అన్నారు. దానికి ఉదాహరణ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా స్వయంగా వారి చేతుల మీదుగా రూ..608 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభించుకున్న విషయాన్ని ప్రతిపక్ష నాయకుడికి గుర్తు చేయడం జరుగుతుందని, అదే విధంగా శాసనసభ్యులు దొంతి మాధవరెరెడ్డి శాసనసభ్యుడిగా ఎన్నికైన వెంటనే నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు అందించి నేడు దాదాపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు, నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు శాసనసభ్యులు దొంతి సహకారంతో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజ్ నిర్మాణం కొరకు 150 కోట్లు, నర్సింగ్ కాలేజ్ నిర్మాణం కొరకు 25 కోట్లు, 40 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ నుండి అన్ని మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలు,ఆర్ బి శాఖ నుండి 12,85 కోట్లతో జల్లి నుండి లింగగిరి వరకు, 17 కోట్లతో చెన్నారావుపేట నుండి కేసముద్రం వరకు, 16 కోట్లతో నెక్కొండ నుండి సంగెం వరకు డబల్ రోడ్ల నిర్మాణం, నర్సంపేట నుండి వరంగల్ వరకు ఫోర్ లైన్ రోడ్, అదే విధంగా నియోజకవర్గంలో అనేక డబుల్ రోడ్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 15 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు మరియు సైడ్ కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, నేడు నర్సంపేట మున్సిపాలిటీలో 30కోట్లతో నిధులతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణాలు చేస్తున్నామన్నారు, అదేవిధంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన మా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ కొరకు ప్రత్యేకంగా 40 కోట్ల నిధులు మంజూరు కోరగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని మరో మారు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు, నర్సంపేటలో ఇటీవల జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో వివిధ అభివృద్ధి పనులపై స్థానిక శాసనసభ్యులు దొంతి మాట్లాడుతూ నియోజకవర్గానికి అదనంగా 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కోరగా ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీని ప్రతిపక్ష నాయకుడు మర్చిపోవద్దన్నారు, నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పతో పనిచేస్తున్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు, అనేక హామీలతో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నియోజకవర్గానికి తీసుకురాని మీకు, ఎమ్మెల్యే దొంతి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కమిషన్లు దళిత బంధు పథకంలో కమిషన్లు, బీసీ బందు కమిషన్లు, మైనార్టీ బందు కమిషన్లు, అక్రమ భూదందాల్లో కమిషన్లు, అక్రమ మొరం దందాలల్లో కమిషన్లు, తీసుకున్న మీరా మా నాయకుడు గురించి మాట్లాడేది, దాతలు పేద ప్రజలకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాన్ని కూడా అక్రమంగా మీ సొంత నాయకుల పేర్లపై మార్చుకొని అమ్ముకోని సొమ్ము చేసుకున్న విషయాన్ని మర్చిపోయి కమిషన్లు తీసుకునే సంస్కృతిపై మీరు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని పెండెం రామానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, చింతల కార్తీక్ రెడ్డి, మెరుగు కిరణ్, భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు..

# చింత కృష మాతృమూర్తి మరణం బాధాకరం




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి ములుగు జిల్లా సభ్యుడు చింత కృషఆదివాసీ మాతృమూర్తి రాములవ్వ పెద్ద కర్మ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ దండోరా జాతీయ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత జిల్లా చైర్మన్ అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి ములుగు జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ హాజరై నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ఆదివాసీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ములుగు జిల్లా సభ్యుడు జన్ను రవిమాదిగ,తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ యాసం రాజన్న ఆదివాసీ, జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు(మైత్రి) తెలంగాణ జేఏసి. ములుగు జిల్లా కన్వీనర్ చాప బాబు దొర,ఎమ్మార్పీఎస్ గోవింద రావుపేట మండల అధ్యక్షుడు ఎనగంధుల మొగిలి మాదిగ, గోవిందరావుపేట మండలం రంగాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బలుగూరి శ్రీను మాదిగ,ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ ములుగు జిల్లా కార్యదర్శి దబ్బ సాగర్ నాయక పోడ్,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోట సంపత్ నాయక పోడ్,జిల్లా కార్యదర్శి వట్టం సురేష్ ఆదివాసీ తదితర ముఖ్య నేతలతో పాటు బంధువులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.